# ఆడపిల్లకు అభయం!




శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు

- జయశ్రీ రెడ్డి, MA LLB, రాష్ట్ర ప్రభుత్వ మహిళా కమిషన్ సభ్యురాలు

## ప్రతి బాలికా తెలుసుకోవాల్సిన అంశాలు

- ఈ భూమి మీదకు వచ్చిన ప్రతి బాలికా మగవారి టార్గెట్టే.
- కాబట్టి, మిమ్మల్ని మీరు కాపాడుకునేందుకు ఎలాంటి మొహమాటం లేకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి.
- మిమ్మల్ని ఎవరైనా తాకుతున్నారా?
- ఎందుకు తాకుతున్నారు? ఏ ఉద్దేశంతో తాకుతున్నారు?
- అసలు ఒక మనిషి, మరో మనిషిని ముట్టుకోవాల్సిన అవసరం ఏమిటి?
- గుడ్ టచ్ అంటే... మంచి ఉద్దేశంతో, ఆప్యాయత చూపించ దగిన అమ్మా నాన్నలు ; తాత-బామ్మ లేదా అమ్మమ్మ పిల్లల్ని దగ్గరకు తీసుకోవటం. వారు బుగ్గమీద లేదా నుదుటి మీద ముద్దు పెట్టటం గుడ్ టచ్!
- బ్యాడ్ టచ్ అంటే- చెడు ఉద్దేశంతో మీ శరీరంలోని భాగాలను, మీ శరీరాన్ని వేరే ఎవరైనా తాకటం.
- ఎవరైనా సరే, మన శరీరంలో తాక కూడని ప్రదేశాలను తాకటం బ్యాడ్ టచ్!
- గిల్లటం, తోయటం, భుజాలమీద చేతులు వేసి... మిగతా శరీరంలోని బాడీ పార్ట్స్‌ను టచ్ చేయటం వంటివి ఎవరూ చేయకూడదు. ఇవన్నీ ఎవరు చేసినా బ్యాడ్ టచ్‌గానే అర్థం చేసుకోండి!
- ఈ విషయం పిల్లలందరూ తెలుసుకోవాలి, మీ శరీరం మీద మీకు తప్ప ఎవరికీ హక్కు లేదు.
- ఇలా మిమ్మల్ని ఎవరైనా లోబరచుకోవటానికి ప్రయత్నం చేస్తే... వారి నుంచి తప్పించుకోవాలి.
- ఎదురు తిరగాలి. తిరగబడాలి. కొట్టాలి... అవసరమైతే కొరికి, రక్కి అయినా తప్పించుకోవాలి!
- ఎవరు ఇలా ఇబ్బంది పెడుతున్నారో ఎలా గమనించుకోవాలి.
- పసి పిల్లలు మొదలు ముసలివారి వరకు బాలికలమీద, స్త్రీలమీద జరిగే అఘాయిత్యాల్ని, దుర్మార్గాల్ని మనమంతా తెలుసుకోవాలి.
- ఆడపిల్లలమీద అఘాయిత్యాలు, నేరాలు చేసేవారు స్నేహంగా సన్నిహితంగా మంచిగా ఉన్నట్టు నటించి... ఆ తరవాత క్రమక్రమంగా హద్దులు మీరతారు.
- మగ పిల్లలతో కూడా ఇలా చెడుగా ప్రవర్తించేవారు ఉంటారు.
- ఇలాంటి విషయాల్ని వెంటనే మీ తల్లిదండ్రులకు చెప్పండి.
- అంతే కాకుండా, మిమ్మల్ని ఎవరైనా గమనిస్తున్నారా?
- మిమ్మల్ని ఎవరైనా వెంటాడుతున్నారా?
- ఎందుకు గమనిస్తున్నారు?
- ఎందుకు మీతో మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారు?
- ఆ మాటల్లో వేరే అర్థాలున్నాయా?
- ఇలాంటి అంశాలకు సంబంధించి దాపరికాలు లేకుండా మీ తల్లిదండ్రులతో, మీ స్నేహితులతో చర్చించండి...
- ఫలానా వారు మిమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని మీకు అనిపిస్తే... అటువంటి వ్యక్తులు మీరు ఒక్కరే ఉన్నప్పుడు కలిసేందుకు ప్రయత్నిస్తే... వెంటనే అక్కడినుంచి మీకు రక్షణ ఉన్న చోటికి వెళ్లండి.
- లేదా వెంటనే మీ తల్లిదండ్రులకు, లేదా మీ సంరక్షకులకు ఫోన్ ద్వారా తెలియజేయండి.
- అవతలి వారు ఏమనుకుంటారో అని ఏమాత్రం భయపడకండి!
- ఒక్కటి గుర్తుంచుకోండి... ఫలానా వారే ఇలా ప్రవర్తిస్తారని అమాయకంగా ఆలోచించకండి.
- ఫలానా వారు ఇలా ప్రవర్తించరు అని అనుకోకండి.
- చివరికి మీ ఇంట్లో, బడిలో, బస్సులో, పరిసరాల్లో ఉన్న ఎవరైనా ఇలా దుర్మార్గంగా ప్రవర్తించే అవకాశం ఉంటుందని మర్చిపోకండి.
- మీ శరీరాన్ని ఎవరు తాకినా, కావాలని కాకుండా ఏదో తెలియక తగిలినట్టు, తాకినట్టు నటిస్తున్నా... వెంటనే అప్రమత్తం కావాలి.
- మీ దుస్తులు విప్పండి అని ఎవరు అడిగినా గట్టిగా తిరగబడండి.
- మీరు దుస్తులు విడిచి ఉన్నప్పుడు ఫొటోలు తీయాలనిగానీ, వీడియో తీయాలనిగానీ ఎవరైనా ప్రయత్నిస్తే దాన్ని తీవ్రంగా పరిగణించండి.
- రహస్యంగా ఇలాంటి పనులు చేస్తున్నారా అన్నది కూడా ఎప్పటికప్పుడు గమనించుకోండి.
- ఒక్కటి గుర్తుంచుకోండి... చట్టం ఇలాంటి ప్రతి ఒక్క దుర్మార్గాన్ని తీవ్రంగా పరిగణిస్తుంది.
- కాబట్టి, మీ తల్లిదండ్రులకు, మీ బడిలోని లేడీ టీచర్లకు ఈ విషయాన్ని వెంటనే తెలియజేయండి.
- వేధింపులు ఎక్కువ అయిన తరవాత కాదు... ముందే తెలియజేయండి.



## తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు


- మీ పిల్లలకు మాట్లాడటం వస్తున్న దశ నుంచి వారికి జాగ్రత్తలు చెప్పండి.
- ఎల్‌కేజీకి లేదా పీపీ-1కి వెళ్లని వయసు వరకు పిల్లల్ని తల్లిదండ్రులే కాపాడుకోవాలి.
- ఆ తరవాత, ఆడపిల్లల మీద ఎలాంటి దాడి జరిగే అవకాశం ఉందో తల్లిదండ్రులు చెప్పాలి. బడిలో టీచర్లు కూడా చెప్పాలి.
- భయపడకుండా ఎలా ఎదుర్కోవాలో నేర్పాలి.
- ఇలా ఎవరు చేసినా వెంటనే మాకు చెప్పండి అని స్పష్టంగా చెప్పాలి. భయపడవద్దు... మీరు దాచిపెట్టవద్దు... మేం మీకే సపోర్ట్ చేస్తాం అని తల్లిదండ్రులు చెప్పాలి!
- ఇలా ఎవరైనా చేస్తున్నారు అని పిల్లలు అంటే వారిని తల్లిదండ్రులు సపోర్ట్ చేయాలి.
- పిల్లలు ఏ విషయాన్ని అయినా ధైర్యంగా, మొహమాటం లేకుండా, భయపడకుండా మీతో చెప్పే పరిస్థితి కల్పించండి!
- ఇది నీ శరీరం... దీన్ని నువ్వు కాపాడుకోవాలి... దీనిమీద నీకు తప్ప ఎవరికీ హక్కు లేదు అని మీ పిల్లలకు తెలియజేయాలి.
- మీ పిల్లలతో ఎందుకు ఈ విషయం చెపుతున్నారో వారి వయసుకు తగ్గట్టు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వివరించాలి!
- బయటి ప్రపంచంలో ఎలాంటి దుర్మార్గాలు జరుగుతున్నాయో కూడా పిల్లలకు చెప్పి, వారు జాగ్రత్తలు పాటించేందుకు సహకరించాలి.
- ఎవరైనా తనను ఇబ్బందికరంగా ముట్టుకుంటే, ఆ విషయాన్ని ఎలాంటి సంకోచం లేకుండా పిల్లలు చెప్పే పరిస్థితి ప్రతి ఒక్క ఇంట్లో ఉండాలి. ఇలాంటి వాతావరణం కల్పించటం తల్లిదండ్రుల బాధ్యత.
- తమను గిల్లటం, గిచ్చటం, కౌగలించుకోవటం, ముద్దాడటం వంటివి ఎవరూ చేయకుండా... తమ శరీరంలో ప్రైవేట్ భాగాల్ని ఎవరూ తాకకుండా నిలువరించేలా పిల్లలకు జాగ్రత్తలు చెప్పాలి.
- అలాగే, మీ పిల్లలు కూడా మిగతా పిల్లలు, పెద్దల విషయంలో ఎలా ప్రవర్తించకూడదో కూడా వారికి వివరించాలి.
- చివరికి మీ బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అయినా సరే తమ శరీరాన్ని తాకుతుంటే, తాకవద్దు అని నిర్మొహమాటంగా చెప్పాలని, అలా తాకటాన్ని నిలువరించాల్సిందే అని మీ పిల్లలకు స్పష్టంగా అర్థం అయ్యే విధంగా చెప్పాలి.
- ఆడపిల్ల తనను తాను కాపాడుకోవాలి. అమాయకత్వం పనికిరాదు. తెలుసుకోవాలి. తల్లులనుంచి, మహిళా టీచర్ల నుంచి, తన నేస్తాలనుంచి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. మనుషుల ప్రవర్తనను గురించి ఆమెకు తెలియజేయాలి. ఇంట్లో అమ్మ, బడిలో టీచర్ ఈ విషయాలను వివరించాలి.
- ఇదంతా మనిషి ప్రవర్తనకు సంబంధించిన అంశం.
- పోలీసుల ద్వారా మాత్రమే కాదు... మీ కుటుంబాల వారంతా కలిసి ఎదుర్కోండి. మీ మిత్రుల సహకారంతో ఎదుర్కోండి.
- పిల్లలకు ప్రవర్తన నేర్పకపోతే, వారి ఇష్టం వచ్చినట్టు వారు ఉంటారని, ఉండవచ్చు అని తల్లిదండ్రులే ప్రోత్సహిస్తేనే ఇలాంటి చెడ్డ ప్రవర్తన మరింత ఎక్కువ అవుతుంది!

## టీచర్ల పాత్ర కీలకం

- టీనేజిలో ఉన్న బాలికలకు సామాజికంగా ఎదురయ్యే జెండర్ పరమైన సమస్యలు, వాటిని ఎదుర్కోవటం ఎలా అన్న అంశాలమీద అవగాహన కల్పించాలి.
- ఇంటిలో, పరిసరాల్లో, పబ్లిక్ ప్లేసెస్‌లో, ప్రయాణంలో, బడిలో, కాలేజీలో... ఇలా నిత్య జీవితంలో సమస్యలు ఎటునుంచి వచ్చే అవకాశం ఉంటుంది? వాటి నివారణ చర్యలు ఎలా అన్నది వివరించాలి.
- ఆకతాయిలనుంచి, వెంటపడి వేధించేవారినుంచి, చివరికి బాగా తెలిసిన వారినుంచి కూడా ఎలాంటి సమస్యలు రావచ్చునన్నది అవగాహన కల్పించాలి.
- మొబైల్స్-గేడ్జెట్స్ ద్వారా వచ్చే కొత్తరకం దాడులనుంచి ఎదుర్కోవటం ఎలా అన్నది వివరించాలి.
- వేధింపులను ప్రారంభంలోనే నిర్భయంగా వెల్లడించేలా ప్రోత్సహించాలి.
- అన్ని సమయాల్లో అండగా ఉండే దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రోత్సహించాలి.
- తల్లిదండ్రులకు గానీ, టీచర్లకు చెప్పటంతోపాటు, నేరుగా మహిళా పోలీసులకు(దిశ స్టేషన్లకు) ఎలా ఫిర్యాదు చేయవచ్చో వారికి నేర్పించాలి.
- కలసికట్టుగా ఆడపిల్లలు ఉండాల్సిన అవసరాన్ని వివరించాలి, అదే సమయంలో స్నేహాలను ఎంతవరకు ఆమోదించాలో, ఎక్కడ జాగ్రత్తపడాలో కూడా తెలియజేయాలి.
- మన సమాజంలో మహిళల్లో, బాలికల్లో పెద్ద సమస్యగా లేకపోయినా, తాగుడు, మాదక ద్రవ్యాలు, బానిసలుగా మార్చే ఇతర దురలవాట్లనుంచి దూరంగా ఉండటం ఎలా అన్నది వివరించాలి.
- బాలికలకు చట్టపరంగా ఉన్న రక్షణలు, హక్కుల గురించి చట్టాల గురించిన అవగాహన కల్పించాలి.
- చదువే వారి ఎంపవర్‌మెంట్‌కు అన్నింటికంటే ముఖ్యం అన్న విషయాన్ని తెలియజెప్పాలి.
- ఆడపిల్లల రక్షణ, భద్రతకు సంబంధించి కీలకం అనిపించిన ఇతర అంశాలను కూడా ఈ సదస్సులో వివరించాలి.

ఆడపిల్లలమీద దాడులు, బెదిరింపులు, నేరాలను జరగక ముందు దశలోనే అడ్డుకునేందుకు ఈ సదస్సులు వారికి కనీస అవగాహనను కల్పించాలి.

# మహిళా సాధికారతకు ప్రతినిధులు



శ్రీమతి రోజా | శ్రీమతి తానేటి వనిత | శ్రీమతి ఉష శ్రీచరణ్ | శ్రీమతి విడదల రజని | శ్రీమతి వాసిరెడ్డి పద్మ | శ్రీమతి వంగా గీత | శ్రీమతి చింతా అనూరాధ | శ్రీమతి జకియా ఖానుమ్

"స్త్రీలను బలహీనులుగా చిత్రీకరించటం అపరాధం. ఇది మగవారు చేస్తున్న అన్యాయం. నైతికత శక్తిమంతమైనది అని మనం అంగీకరిస్తే... మహిళలు మగవారికంటే అంచనా వేయలేనంత అధికులు.

– మహాత్మా గాంధీ

"మహిళల్లో శక్తిమంతులంటే ఎవరన్న ప్రశ్నకు సమాధానం... గొంతెత్తి ఉన్నది ఉన్నట్టు మాట్లాడగలిగిన మహిళలంతా శక్తిమంతులే!

– మిలిండా గేట్స్

"మహిళలంతా మహారాణుల్లా ఆలోచించాలి. ఎందుకంటే మహారాణి యుద్ధంలో ఓటమి గురించి ఏనాడూ భయపడదు. ఒక్కోసారి ఓటములు, వైఫల్యాలు కూడా విజయానికి మెట్లుగా ఉపయోగపడతాయి.

– ఓప్రా విన్‌ఫ్రే

"చులకన అయ్యాం, అవమానం పాలయ్యాం అని మీకుగా మీరు భావించనంతరవకు .... మిమ్మల్ని ఎవరూ అవమానించలేరు!

– ఎలీనార్ రూజ్‌వెల్ట్

## ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు
## శిక్షలపై పిల్లలకు ప్రాథమిక అవగాహన

- తెలుగు సినిమాలు, ఇండియన్ సినిమాలు ఆడపిల్లల్ని మహిళల్ని వేధించటాన్ని నేరంగా కాకుండా అదేదో మన సంస్కృతి, సంప్రదాయంలో భాగం అన్నట్టు ; లైట్‌గా తీసుకోవాలని చెపుతుంటాయి.
- కొన్ని సినిమాల్లో హీరోయే వేధిస్తాడు... మరి కొన్నింటిలో విలన్‌కు బుద్ధి చెపుతుంటాడు. ఇదో దుర్మార్గమైన వ్యవహారం.
- స్కూళ్ళు, కాలేజీలు, పొరుగింటి వాళ్ళు, అపరిచితులు... ఎవరైనా ఆడపిల్ల లేదా మహిళ కనిపిస్తే చాలు చులకనగా మాట్లాడటం, లేదా వంకర మాటలు, చేష్టల ద్వారా ఆమెను టార్గెట్ చేయటం... ఇదంతా ఈవ్ టీజింగ్‌లోకే వస్తుంది.
- ఈవ్ టీజింగ్ అనే పదం ఐపీసీలో నేరుగా లేకపోయినా ఇలా ఆడపిల్లల్ని స్త్రీలను వేధించటం పలు సెక్షన్ల ప్రకారం నేరం.

■ ఇందుకు సంబంధించిన సెక్షన్లు...

**1) ఐపీసీ 294**

అసభ్యంగా ప్రవర్తించటాన్ని ఈ సెక్షన్ నేరంగా పరిగణిస్తోంది.

- బహిరంగ ప్రదేశాల్లో... అంటే గుడులు, చర్చీలు, బడులు, బస్సులో, ప్రయాణసాధనాల్లో, థియేటర్లలో, పార్కుల్లో, బస్టాండ్లలో, ఇలా పబ్లిక్ ప్రదేశాల్లో ఎక్కడైనా... లేదా పబ్లిక్ ప్రదేశాల సమీపంలో అయినా... అసభ్య ప్రవర్తన ; వెకిలి మాటలు, పాటలు, పద్యాలు, ద్వంద్వార్థ మాటలు, పాటలు పాడటం వంటివన్నీ ఈ సెక్షన్ ప్రకారం నేరాలు.
- ఈ నేరాలకు శిక్ష... మూడు నెలల వరకు జైలు లేదా జరిమానా లేదా రెండూ కలిపి విధించవచ్చు.

**2) ఐపీసీ 354**. ఈ సెక్షన్ చాలా విస్తృతమైనది. మహిళ లేదా ఆడపిల్ల మీద దాడి చేయటం ; బల ప్రయోగం చేయటం, ఆమె మర్యాదకు భంగం కలిగించే ఉద్దేశపూరిత చర్యలు... ఇవన్నీ నేరాలని ఈ సెక్షన్ స్పష్టం చేస్తోంది.

- ఈ నేరాలకు శిక్ష కనీసం ఒక ఏడాది నుంచి 5 సంవత్సరాల వరకు. అంతే కాకుండా... జరిమానా కూడా విధించవచ్చు.

**3) సెక్షన్ 354-ఏ ప్రకారం...** ఏ మగవాడు అయినా లైంగిక వేధింపులకు పాల్పడటం నేరం.

- ఈ నేరాలకు న్యాయస్థానం మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు.
- మహిళకు లేదా బాలికకు మగవాడు బలవంతంగా అశ్లీల దృశ్యాలను చూపించటం నేరం. ఈ నేరానికి ఏడాది వరకు కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు.

**4) ఐపీసీలోని 354 బి సెక్షన్ ప్రకారం** ఒక మహిళ లేదా బాలిక దుస్తులు తొలగించటంగానీ, ఆమెను వివస్త్రను చేయటంగానీ నేరాలు.

- ఈ నేరానికి కనీసంగా మూడేళ్లనుంచి ఏడేళ్ళ వరకు, నేరం తీవ్రతను బట్టి కారాగార శిక్షతో పాటు జరిమానా కూడా విధించవచ్చు.

**5) 354 సి సెక్షన్ ప్రకారం...** ఏ మహిళ అయినా తాను వ్యక్తిగతంగా ఎవరికీ కనిపించకుండా, స్నానం కానివ్వండి, కాలకృత్యాలవంటివి కానివ్వండి, శృంగారం కానివ్వండి.... తన శరీర భాగాలు బయట ఎవరికీ కనిపించకుండా నిర్వహించుకునే ఏ కార్యక్రమాన్ని అయినా ఎవరైనా చూడటం, ఫొటోలు తీయటం, వాటిని ఇతరులకు పంపటం... ఇవన్నీ కఠినంగా శిక్షించదగిన నేరాలని ఈ సెక్షన్ చెపుతోంది. దీనికి కనీసంగా ఏడాదినుంచి గరిష్ఠంగా 3 ఏళ్ళు జైలుతో పాటు, భారీగా జరిమానా కూడా విధించవచ్చు.

**6) 354 సి సెక్షన్ ప్రకారం...** బాలికను లేదా మహిళను వెంటాడటం లేదా వెంబడించటం... తిరస్కరిస్తున్నా మగవాడు అదే ప్రవృత్తి కనబరచటం నేరం. అలాగే, ఒక మహిళకు సంబంధించిన ఇంటర్‌నెట్ అకౌంట్లు, ఈ మెయిల్ తదితర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ కార్యకలాపాల మీద నిఘా వేయటం వంటివి నేరాలు. ఇందుకు గరిష్ఠంగా మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా, లేదా రెండూ విధించవచ్చు.

**7) 509 సి సెక్షన్ ప్రకారం...** మాటల్లోగానీ, హావభావాల్లోగానీ, చేష్టల ద్వారాగానీ, సంజ్ఞల ద్వారాగానీ, మహిళను లేదా బాలికను జెండర్‌పరంగా కించపరచటానికి, అవమానించటానికి మహిళల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి పనిని ఏ మగవాడు చేసినా... అటువంటి నేరానికి గరిష్ఠంగా మూడేళ్ళు జైలు, జరిమానా కూడా విధించవచ్చు.


**8) లైంగిక నేరాలనుంచి పిల్లల్ని రక్షించే పోక్సో చట్టం**

2012కు ముందు పిల్లల మీద జరిగే సెక్స్ పరమైన నేరాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి చట్టమూ లేదు. ఒక వేళ మగ పిల్లలు ఇలాంటి వేధింపులకు గురైతే ఏ చట్టం ప్రకారం వేధించిన వారిని శిక్షించాలన్నది కూడా చట్టంలో లేదు.


ఈ నేపథ్యంలోనే ప్రివెన్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) చట్టం 2012లో వచ్చింది. ఈ చట్టం బాలల మీద జరిగే నేరాల్లో ప్రధానంగా 6 రకాల నేరాలను, ఆ నేరాలకు వేసే శిక్షలను నిర్వచిస్తూ రూపొందింది.

## దిశ యాప్ తోడుంటే... రక్షణ మీ వెంటే!

- దిశ యాప్... ఇది ఏపీ ముఖ్యమంత్రి శ్రీ జగనన్నగారి మానస పుత్రిక.
- దిశ అంటే ఆడపిల్లలకు భరోసా. దిశ అంటే ఇంట్లో ఉన్న స్త్రీలకు భరోసా.
- ప్రయాణం చేస్తున్నప్పుడు, అనుకోని సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు... నేరం జరిగే అవకాశం ఉంది అని ; లేదా నేరం జరుగుతోంది అని మీ కుటుంబ సభ్యులకు, మీ మిత్రులకు, పోలీసులకు సెకన్లలోనే తెలియజేసే మొబైల్ యాప్ దిశ.
- ప్రతి ఒక్క ఆడపిల్లకు, ప్రతి ఒక్క మహిళకు తనతో ఉండాల్సిన రక్షణ దిశ.
- ఏ బాలిక అయినా, ఏ స్త్రీ అయినా ఆపదలో ఉన్నానని భావిస్తే... దిశ యాప్ ద్వారా ఒక్క ఎస్‌వోఎస్ పంపితే.... మీరు ముందుగా నిర్దేశించిన అయిదుగురికి, అంటే మీ కుటుంబ సభ్యులు లేదా మిత్రులకు, వారితోపాటు పోలీసులకు... మీరు ఎక్కడ ఉన్నారో పిన్‌పాయింటెడ్‌గా క్షణాల్లోనే సమాచారం వెళుతుంది.
- ఆడపిల్లలంతా తమ మొబైల్ ఫోన్‌లో తప్పనిసరిగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ఫోన్‌లో ఈ యాప్ ఉన్నట్టయితే, ఆపద సమయంలో చిన్న బటన్ నొక్కితే, లేదా అయిదు సార్లు మీ మొబైల్ ఫోన్‌ను ఊపితే... వెంటనే పోలీసులకు, మీ కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల్లో అయిదుగురికి ఒకేసారి సమాచారం ఇచ్చేందుకు, మీరు ఎక్కడ ఉన్నారో... పిన్ పాయింటెడ్‌గా సందేశం వెళుతుంది. ఆపదలో ఉన్న వారు ఏ పరిస్థితిలో ఉన్నారో తెలియజేస్తూ పది సెకన్ల వీడియో కూడా వీరందరికీ వెళుతుంది.




- వెంటనే పోలీసులు ఇలా ఎస్‌వోఎస్ పంపినవారి రక్షణ కోసం రావటం జరుగుతుంది.
- స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి బాలికతో, ప్రతి మహిళతో ఈ యాప్ డౌన్‌లోడ్ చేయించాలి.
- ఈ యాప్‌ను ఉపయోగించే విధానాన్ని మీరు నేర్చుకోవటమే కాకుండా ప్రతి ఒక్కరికీ నేర్పాలి!
- ఈ యాప్‌ను ఉపయోగించటం చాలా సులభం.
- ఇప్పటి వరకు దాదాపు 1.3 కోట్ల మంది దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ఉపయోగించి సరైన సమయంలో రక్షణ పొందినవారు దాదాపు 1200 మంది.
- ఆపద ఎప్పుడు వస్తుందో, ఎలా వస్తుందో, ఎవరినుంచి వస్తుందో తెలియదు. కానీ, ఆపద వస్తే వెంటనే ఒక్క పిలుపుతో పోలీసులను, మిత్రుల్ని, కుటుంబ సభ్యుల్ని అప్రమత్తం చేసి రక్షణ పొందే ఈ అవకాశాన్ని తప్పకుండా మీతో ఉంచుకోండి!




మరి కొన్ని విషయాలు తెలుసుకునేందుకు ఈ పుస్తకాన్ని యాక్సెస్ చేయండి... కింద ఇచ్చిన క్యూఆర్ కోడ్ ద్వారా ఈ పుస్తకంలో విషయాలు చదివే వీలుంది!


**Jaya Sri Reddy**
Member,
AP Women's Commission

jayasri_apwc | Jayasri APWC | @Jayasri_APWC
AP LAW POINT | aplawpoint.com
jayasrireddy.apwc@gmail.com


### ముఖ్యమైన హెల్ప్‌లైన్ ఫోన్ నంబర్లు

**100** పోలీసులకు ఏ సమాచారం చెప్పాలన్నా, పోలీసుల నుంచి వెంటనే రక్షణ అడగాలన్నా ఈ నెంబరుకు డయల్ చేయండి.

**1091** మీకు ఎక్కడైనా ఈవ్ టీజింగ్ దృశ్యాలు కనిపించాయా? వరకట్నం కారణంగా ఇబ్బందులు పడుతున్నారా? ఇటువంటి వాటితో పాటు అత్తమామల హింసలను, ఆకతాయిల ఆగడాలను గురించి సమాచారం కోసం.

**1098** 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలపై వేధింపులు జరుగుతున్నాయా? ఎక్కడైనా తప్పి పోయారా వంటి వాటిపై సమాచారం ఇచ్చేందుకు.